Series G7DEF

Set – 4

ప్రశ్నా పత్రం కోడ్
Q.P. Code **57**

రోల్ నం.

Roll No.

అభ్యర్థులు ప్రశ్న పత్రం కోడ్‌ను సమాధాన పత్రం యొక్క శీర్షిక పుటలో రాయాలి.

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నపత్రం లో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్న పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **18** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్న పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్న పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్న పత్రం ఉదయం నికు 10.15 ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్న పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **15** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **18** questions.
- **Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

సమయం : *3* గంటలు | మొత్తం మార్కులు : *80*

*Time allowed : **3** hours* | *Maximum Marks : 80*

**General Instructions :**

1. Question paper is divided in __4__ Sections.
2. It has __18__ questions.
3. Section – A has __1__ question from __1__ to __1__.
4. Section – B has __2__ question from __2__ to __3__.
5. Section – C has __9__ question from __4__ to __12__.
6. Section – D has __6__ question from __13__ to __18__.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

**సాధారణ సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో __4__ విభాగాలున్నాయి.
2. ఇందులో __18__ ప్రశ్నలున్నాయి.
3. విభాగం – A లో __1__ నుండి __1__ వరకు మొత్తం __1__ ప్రశ్నలున్నాయి.
4. విభాగం – B లో __2__ నుండి __3__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో __4__ నుండి __12__ వరకు మొత్తం __9__ ప్రశ్నలున్నాయి.
6. విభాగం – D లో __13__ నుండి __18__ వరకు మొత్తం __6__ ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగం – 'ఎ' (Section – A)

1. క్రింది **గద్యాంశాన్ని** చదివి, కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను ఎంచుకొని రాయండి. **5 × 2 = 10**

భాష ప్రధానంగా మనం నోటితో చేసే ధ్వనుల రూపంలో ఉంటుంది. మనుషులందరూ మాట్లాడుతారు గనుక మానవ సమాజాలన్నిటికి భాష ఉంది. వాటిల్లో కొన్ని సమాజాలకు అంటే కొన్ని భాషలకు మాత్రమే లిపి ఉంది. కొన్ని సమాజాలవారు మాత్రమే నోటితో చేసే, ధ్వనుల రూపంలో ఉన్న భాషకు చేత్తో గీసే, లేదా చేత్తో రాసే గుర్తులు కల్పించారు. ధ్వనుల రూపంలో ఉన్న భాషకు కల్పించిన గుర్తులనే లిపి అంటారు.

ఇప్పటికీ లిపులు లేని భాషలు చాలా ఉన్నాయి. మన దేశంలోనే లిపి లేని భాషా సమాజాలున్నాయి. ఒక భాష మాట్లాడే మనుషుల సమూహాన్ని భాషాసమాజం అంటారు. ఉదాహరణకు నీలగిరికొండల్లో నివసించే "తాద" అనే భాషాసమాజం వారికి లిపిలేదు. అట్లాగే అరకు లోయకు దగ్గరలో నివసించే "కొండ" అనే భాషా సమాజం వారికి లిపి లేదు. అట్లాగే, గోండులు, కోయలు – ఇట్లా చాలా సమాజాల వారికి లిపి లేదు. లిపి లేని మానవసమాజాలకన్నా లిపి ఉన్న మానవ సమాజాలు అభివృద్ధికర దశలో ఉండడం మనం తేలికగా గమనించవచ్చు. అందుకు కారణం ఊహించడం కూడా తేలిక. ఒక తరంవారు తమతరంలో సంపాదించిన విజ్ఞానాన్ని తమ తరవాతి తరం వాళ్లకి అందించే ఉత్తమమైన సాధనం లిపి.

కనీసం ఇప్పటివరకూ ఇదే మేలైన సాధనం, అట్లా పోనుపోను తర్వాత తర్వాత తరాల వారికి తమ పూర్వుల విజ్ఞాన సంపద అందుతుంది. దాని ఆధారంతో తరవాతవాళ్లు ఇంకా ముందుకి పోతారు. మానవజాతి అభివృద్ధికి, లిపి ఇట్లా దోహదకారి అవుతుంది.

ప్రపంచంలో లిపులు చాలా రకాలున్నాయి. ఉద్దేశించిన వస్తువుతో దగ్గరి సంబంధం ఉన్న లిపిని చిత్రలిపి అంటారు. ప్రాచీన ఈజిప్టుల లిపి, మనదేశంలోని హరప్పా, మొహంజోదారో నాగరికత వారి లిపి ఇట్లాంటిదే నంటారు. చైనావారి లిపి కూడా ఆ రకపు చిత్ర లిపి నుంచే పరిణామం చెందిందంటారు. భారత దేశపు భాషలకు వాటి లిపులకు ఉన్న సంబంధం ధ్వని సంబంధమైనది. అంటే మనదేశంలో లిపులకూ వస్తువులకూ సహజ సంబంధంలేదు.

మనిషి నోటితో చేసే ధ్వనులకు మాత్రమే అవి గుర్తులు. తేడాలున్నప్పటికీ ఐరోపావారి లిపుల పద్ధతి అదే. లిఖిత సంప్రదాయం ఉన్న ఏ భాషలో అయినా ఉచ్చారణలో ఉన్న అన్ని రకాల ధ్వనులకూ గుర్తులుండవు. ప్రధాన ధ్వనులకు మాత్రమే గుర్తులుంటాయి. అయితే భాషకన్నా లిపి ఆలస్యంగా మారుతుంది. అందువల్ల లిపికి, ధ్వనికి ఉన్న సంబంధం కాలక్రమేణా దూరమౌతుంది. భారతీయ భాషా లిపుల్లో ఈ వ్యత్యాసం చాలా తక్కువ, అసలు వ్యత్యాసం లేకపోలేదు.

**ప్రశ్నలు :**

(i) ధ్వనుల రూపంలో ఉన్న భాషకు కల్పించిన గుర్తులను ఏమంటారు ?

(A) ధ్వని (B) లిపి

(C) విజ్ఞానం (D) మాట

(ii) నీలగిరికొండల్లో నివసించే ఏ భాషాసమాజం వారికి లిపి లేదు ?

(A) కొండ (B) తొద

(C) కోయ (D) గోండు

(iii) ప్రాచీన ఈజిప్షుల లిపిని ఏమంటారు ?

(A) ప్రాచీన లిపి (B) చిత్రలిపి

(C) స్పెల్లింగు (D) విచిత్రలిపి

(iv) ఆలస్యంగా మారేది ఏది ?

(A) లిపి (B) భాష

(C) ధ్వని (D) వస్తువు

(v) ఐరోపావారి లిపుల పద్ధతి ఏది ?

(A) నోటితో చేసే ధ్వనులు (B) గుర్తులు

(C) సైగలు చేయుట (D) చిత్రలిపి

~~~

## విభాగం – 'బి' (Section – B)

2. క్రింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 × 6 = 6**

పెద్దపల్లి జిల్లా, మంథని గ్రామ నివాసి సుబ్బారావు తమగ్రామంలో విద్యుత్తు కోతవలన, నీటి సరఫరా లేక పోవుట వలన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఆ జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన విషయాన్ని రాయండి.

3. క్రింది ప్రక్రియలలో ఒక దానికి **100** పదాలలో జవాబు రాయండి. **1 × 5 = 5**

(i) **దినచర్య**

నీ పేరు శివరాం. ఒక రోజున పాఠశాలకు ఆలస్యంగా వెళ్లావు. తరగతి ఉపాధ్యాయులు నిన్ను ప్రధానోపాధ్యాయుల దగ్గరకు వెళ్లి అనుమతి తీసుకు రమ్మన్నారు. ప్రధానోపాధ్యాయులు నీవు ఆలస్యముగా వచ్చుటకు గల కారణాన్ని విని నిన్ను మెచ్చుకుని బహుమతి కూడా ఇచ్చారు.

ఆ కారణాన్ని, నీ మానసిక స్థితిని గురించి నీ మనసులో కలిగిన భావనలు దినచర్య రూపంలో రాయండి.

(ii) **వార్తా నివేదిక**

నీ పేరు గోపాల్. నీవు భూపాలపల్లిలో నివసిస్తున్నావు. మీగ్రామంలో గ్రంథాలయం లేదు. గ్రంథాలయ ఆవశ్యకతను తెలియజేస్తూ కింద ఇచ్చిన పదాలను ఉపయోగించి, ఆంధ్రజ్యోతి తెలుగు దినపత్రికకు వార్తానివేదికను తయారు చేయండి.

**పదాలు**

గోపాల్, పల్లెటూరు, గ్రంథాలయం, లాభాలు, నష్టాలు, పుస్తకసేకరణ, పఠనాసక్తి పెంపొందుట, పేదవిద్యార్థులకు సహాయపడుట, ఆవశ్యకత, విజ్ఞానము, గ్రంథాలయం గొప్పదనం.
~~~

~~~

## విభాగం – 'సి' (Section – C)

4. సంధులకు చెందిన క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించి రాయండి. **4 × 1 = 4**

తెలుగులమీది సాంస్కృతిక పరుషములకు గసడదవలు రావు.

(i) పై సూత్రమం ఏ సంధికి చెందినది ?

(A) గసడదవాదేశ సంధి (B) పడ్వాది సంధి

(C) పుంప్వాదేశ సంధి (D) ద్విరుక్త టకార సంధి

(ii) పడ్వాది సంధికి ఉదాహరణ ?

(A) కాలుసేతులు (B) భయపడు

(C) కట్టెదుట (D) వికటపు నవ్వు

(iii) అప్పురము – ఏ సంధికి ఉదాహరణ ?

(A) పుంప్వాదేశ సంధి (B) పడ్వాది సంధి

(C) గసడదవాదేశ సంధి (D) త్రిక సంధి

(iv) దీనురాలు – సంధి విడదీస్తే __________.

(A) దీను + రాలు (B) దీన + రాలు

(C) దీన + ఆలు (D) దీనుర్ + ఆలు

5. ఛందస్సుకు సంబంధించిన కింది ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

దండమునెక్కి చాటెదను దాశరధీ కరుణా పయోనిధీ !

(i) పై పద్యపాదంలో గల గణాలు ఏవి ?

(A) నజభజజజర (B) సభరనమయవ

(C) భరనభభరవ (D) మసజసతతగ

(ii) పై పాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

(A) ఉత్పలమాల (B) చంపకమాల

(C) శార్దూలం (D) మత్తేభం
~~~

(iii) చంపకమాల పద్యపాదంలో ఎన్నవ అక్షరం యతి స్థానం ?

(A) 10 వ అక్షరం (B) 13 వ అక్షరం

(C) 11 వ అక్షరం (D) 14 వ అక్షరం

(iv) మత్తేభం – పద్యపాదంలో అక్షరాల సంఖ్య ?

(A) 21 (B) 19

(C) 20 (D) 18

6. ఈ క్రింది సమాసాలకు చెందిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) కమలగర్భుడు – ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం (B) బహువ్రీహి సమాసం

(C) ద్వంద్వ సమాసం (D) రూపక సమాసం

(ii) "నగరారణ్యం" – విగ్రహవాక్యం ?

(A) నగరము యొక్క అరణ్యం (B) నగరమునూ అరణ్యమును

(C) నగరం అనెడి అరణ్యం (D) అరణ్యమే నగరం

(iii) ఉభయ పదార్థ ప్రాధాన్యం గలది – ఏ సమాసం ?

(A) రూపక సమాసం (B) ద్విగు సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) ద్వంద్వ సమాసం

(iv) చతుర్భుజములు – విగ్రహవాక్యం ?

(A) భుజములు నాలుగు (B) నాలుగు సంఖ్యగల భుజములు

(C) ఆరు సంఖ్య భుజములు (D) ఎనిమిది సంఖ్య భుజములు

7. ఈ క్రింది అలంకార ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణము ?

(A) ఆపడతి మోము పున్నమినాటి చంద్రబింబం వలె మనోహరంగా ఉన్నది.

(B) ఆ నగరంలోని సౌధాలు గగనాన్ని, తాకుతున్నాయి.

(C) లక్ష్మీ సరస్వతులు సిరి విద్యలనోసగుదురు

(D) ఆ ఏనుగు నడయాడే కొండయా !

(ii) యథాసంఖ్యాలంకార లక్షణాన్ని, గుర్తించండి.

(A) ఉపమానోపమేయాలకు మనోహరమైన పోలిక చెప్పుట.

(B) క్రమంగా అన్వయించుట.

(C) సామాన్యమును విశేషము చేతగాని, విశేషమును సామాన్యము చేతగాని సమర్థించుట

(D) గోరంతను కొండంత చేసి చెప్పుట

(iii) ఉపమేయం అనగా __________ ?

(A) వర్ణించే వస్తువు

(B) వర్ణింపబడే వస్తువు

(C) పోలిక చెప్పని పదము

(D) సమానత్వమును చెప్పుటకు వాడే పదం

(iv) శివాజీ కళ్యాణ దుర్గాన్ని జయించెను. వీరులకు సాధ్యం కానిది లేదు కదా !

ఇందులోగల అలంకారాన్ని, గుర్తించండి ?

(A) ఉపమాలంకారం (B) అతిశయోక్తి అలంకారం

(C) క్రమాలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

8. ఈ క్రింది వానికి **పర్యాయపదాలు** గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2 × 1 = 2**

(i) పెయి

(A) చంద్రుడు, జ్యోత్స్న (B) నేత్రం, నయనం

(C) మేను, దేహం (D) సోయగం, అందం

(ii) పసిడి

(A) కాంచనం, రజతం (B) బంగారం, మడికాసు

(C) సౌవర్ణం, రాజరంగం (D) కనకం, స్వర్ణం

9. ఈ క్రింది జాతీయాలకు అడిగిన విధంగా సమాధానాలను గుర్తించి రాయండి. **2 × 1 = 2**

(i) అగ్గిమీద గుగ్గిలం – ఈ జాతీయాన్ని ఏ అర్థంలో ప్రయోగిస్తారు ?

(A) ఎక్కువ సంతోషము వచ్చినప్పుడు

(B) ఎక్కువ కోపముము వచ్చినప్పుడు

(C) కోపముము లేనప్పుడు

(D) బాధతో ఉన్నప్పుడు

(ii) తృణప్రాయం – ఏ అర్థంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు

(A) తక్కువ విలువైనది (B) ప్రధానమైనది

(C) అంతా మంచితో సమానం (D) నీటితో సమానం

10. ఈ క్రింది సామెతలకు సమాధానాలు గుర్తించి రాయండి. **2 × 1 = 2**

(i) "చిల్లికి చింతపండొత్తినట్లు" – ఈ సామెతకు అర్థం ?

(A) ఎంతో ప్రయాసతో పని పూర్తి చేయడం

(B) ఉపయోగం లేని పని చేయడం

(C) అదృష్టము కలిసి వచ్చుట

(D) ఓపికతో ఎంతో నేర్పుతో పని చేయడం

(ii) చెరువుల పడ్డోన తీసి బావిలేసినట్లు – ఈ సామెతకు అర్థం ?

(A) సహాయం చేసినట్లు నటించడం

(B) ఒక కష్టంనుంచి రక్షించి ఇంకా పెద్ద కష్టంలో వదులుట

(C) తప్పించుకోలేని పరిస్థితి

(D) ఎలాగో కష్టమునుండి తప్పించుకోవడం

11. ఈ క్రింది ప్రక్రియలను గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2 × 1 = 2**

(i) ఎవరిభాష వారికి వినసొంపు – పాఠం ఏ ప్రక్రియకు చెందినది.

(A) వచన కవిత (B) సంపాదకీయ వ్యాసం

(C) భాషా వ్యాసం (D) చారిత్రక వ్యాసం

(ii) దానశీలము – పాఠ్యాంశం ఏ ప్రక్రియకు చెందినది.

(A) కావ్యం (B) గజల్

(C) శతకం (D) పురాణం

12. (A) ఈ క్రింది పరిచిత గద్యాంశాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన జవాబు ఎంచుకుని రాయండి. **5 × 1 = 5**

బండి మా ఇంటి దిక్కు మూల మల్పు దిరిగింది. ఆడ మా పెదమామ ఇంటి పోంటి ఉన్న గరిసెల ఇండ్లల్ల దీపాలు ఎలిగినట్లు నలుగురు మణుసులు మెసిల్నట్లు జళకళ గలగల సప్పుడు ఇనిపిచ్చింది. ఇదేందిరా ? అన్నట్లు మా తమ్ముణి దిక్కు జూసిన, ఎంటనె మా హాజిర్ జవాబు ఎక్కళ్ళేని ఉల్లాసం తోటి బుజాన ఏసుకున్న దస్తు రుమాలు జాడిచ్చి దులుపుకుంట "అక్కా ! ఇది మన మ్యాన పల్లకీలుండె పాత పొత్తులిల్లు, జనం మెదులక బండ జింకలు జేరి అబ్బో అన్నట్లుంటుండె, అది ఇప్పుడు మనూరికి రాత్రిబడి ఐంది. మేమంత గలిసి ఈ ఊళ్ళ ఎవరి పెండ్లిళ్ళైన గాని, వాళ్ళెంత మోతెబరి కర్ణప్ప టేండ్లైన, వాండ్ల పెండ్లిండ్లకు మణుసులు మోసే మ్యానా పల్లకీలు రాగూడదు. సంబురానికి మెరిమెణజేసి పగటి దీపాలెలిగిచ్చి ఊరంత మెరిచ్చిన మెరియ్యాని ఊరేగింపులు తీసె మగ్గూరు లేదు. అంట కట్టడి జేసినం. ఇంగ మన పెత్తాత కండ్లు నిప్పుకలు సెరుగంగ, చేసేది లేక తామసం ఆపుకొని పణ మీది చెమటలు చిన్నపంచె తోటి తుడ్చుకుంట బుస్సు బుస్సు మంటుండంగ మేమంత ఈ పాత సవారీలను బద్దురంగ గుమ్మొలింట్ల అలంకారాలోలె యాళ్ళాడగట్టినం".

**ప్రశ్నలు :**

(i) హాజిర్ జవాబు – అనగా

(A) ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పేవాడు (B) ఎదురు తిరిగేవాడు

(C) హింసించేవాడు (D) మోసగించేవాడు

(ii) "అక్కా ! ఇది మన మ్యాన పల్లకీ లుండె పాత పొత్తులిల్లు" – దీని అర్థం ?

(A) అక్కా ! ఇది దొంగలుండే ఇల్లు

(B) అక్కా ! ఇది మన మేనాలు, పల్లకీలూ ఉండే పాత పొత్తుల ఇల్లు

(C) అక్కా ! ఇది మన పశువులుండే పాత ఇల్లు

(D) అక్కా ! ఇది మన బంధువులుండే పాత ఇల్లు

(iii) మన పాత ఇల్లు ఇప్పుడు ఎలా రూపుదిద్దుకుంది ?

(A) పశువులశాలగా (B) రాత్రిబడిగా

(C) బందుల దొడ్డిగా (D) ఆటస్థలంగా

(iv) "మెరిమెణజేసి" – అంటే ఏమిటి ?

(A) పరుగెత్త చేసి (B) నిద్రపోయేటట్లు చేసి

(C) పారిపోయేటట్లు చేసి (D) ఊరేగింపు చేసి

(v) ఈ పేరాలో నున్న విశేషాలు అక్కతో ఎవరు చెప్పారు ?

(A) తమ్ముడు (B) బావ

(C) అన్న (D) అయ్య

**లేదా (OR)**

12. (B) ఈ క్రింది పద్యము చదివి, ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించి రాయండి.

నిజమానతిచ్చితి నీవు మహాత్మక !
మహిని గృహస్థధర్మంబు నిదియ
యర్థంబుఁ గామంబు యశమును వృత్తియు
నెయ్యది ప్రార్థింప నిత్తు ననియు
నర్థలోభంబున నర్థిఁ బొమ్మనుటెట్లు ?
పలికి లేదనుకంటెఁ బాప మెద్ది
యెట్టి దుష్కర్ముని నే భరించెదఁ గాని
సత్యహీనుని మోవఁజాల ననుచుఁ
బలుకదే తొల్లి భూదేవి బ్రహ్మతోడ
సమరమున నుండి తిరుగకఁ జచ్చుకంటెఁ
బలికి బొంకక నిజమునఁ బరఁగు కంటె
మానధనులకు భద్రంబు మఱియుఁ గలదె ?

ప్రశ్నలు :

(i) పై పద్యంలో మహాత్మక ! అనే సంబోధన ఎవరిని గురించి నిర్దేశింపబడింది ?

(A) బలిచక్రవర్తి గురించి (B) వామనుని గురించి

(C) దుష్కర్ముని గురించి (D) శుక్రాచార్యుని గురించి

(ii) సత్యహీనుని మోవజాల అని అన్నది ఎవరు ?

(A) బ్రహ్మ (B) భూదేవి

(C) దుష్కర్ముడు (D) మానధనులు

(iii) పై పద్యంలో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు ?

(A) వామనునితో బలిచక్రవర్తి

(B) బలిచక్రవర్తి శుక్రాచార్యునితో

(C) శుక్రాచార్యుడు వామనునితో

(D) వీరెవరూ కాదు

(iv) ఈ పద్య పాఠ్యభాగం రచించింది ఎవరు ?

(A) డా. సి. నారాయణరెడ్డి (B) డా. పాకాల యశోదారెడ్డి

(C) పోతనామాత్యుడు (D) నన్నయ

(v) ఈ పాఠ్యభాగం ఎక్కడి నుండి తీసుకోబడింది ?

(A) భారతం (B) భాగవతం

(C) రామాయణం (D) కాశీఖండం

## విభాగం – 'డి' (Section – D)

13. క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి (2)** సంగ్రహంగా సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

(i) హాలికుడు, దాత ఎలా ఉంటే తృప్తిగా ఉంటారు ?

(ii) మంచి మిత్రుడు పుస్తకం వలె ఎలా దారి చూపుతాడు ?

(iii) ఆకలి తట్టుకోలేని వ్యాసునికి పార్వతి చేసిన హితబోధ ఏమి ?

(iv) 'ఎడారిదిబ్బలు దున్నితే ఫలమేముందనకు' – ఈ వాక్యం అందించే సందేశమేమి ?

14. క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి (2)** సంగ్రహంగా సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

(i) మిత్తి పూజమీదనే మిద్దెలు మోపి – దీని అర్థమేమి ?

(ii) ఎవరి మాటలలోను, రాతలలోను ప్రాంతీయత కనిపించేది ? వారిని గురించి రాయండి.

(iii) పత్రికలలోని సంపాదకీయాలకు సాధారణ వార్తాంశాలకు మధ్యనున్న తేడాలేవి ?

(iv) గోలకొండ పట్టణ రూపురేఖలు తీర్చి దిద్దిన ఇంజనీరు కృషిని రాయండి.

15. క్రింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి (1)** విపులంగా సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) 'దానశీలము' – పాఠ్యభాగమాధారంగా బలిచక్రవర్తి ఆడిన మాట తప్పనివాడు సమర్థిస్తూ రాయండి.

(ii) 'శతకమధురిమ' పాఠ్యభాగం ద్వారా నీవు తెలుసుకున్న నీతులు లోకానికి ఏ విధంగా ఉపయుక్త-మౌతాయో వివరించండి.

16. క్రింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి (1)** విపులంగా సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) ఇబ్రహీం కుతుబ్ షా తెలుగు భాషకు చేసిన సాహిత్య సేవను గూర్చి వివరించండి.

(ii) "మూడు తరాల అణచి వేతలో మగ్గిన సమాజాన్ని మళ్ళీ సంక్షేమ పథకాల రూపంలో ఆదుకోవడం తప్పని సరి" – ఈ విషయాన్ని సమర్థించండి.

17. క్రింది పద్యంలో ఏదేని **ఒకదానికి (1)** అన్వయక్రమంతో ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

(i) అనవుడు నల్ల నవ్వి కమలానన యిట్లను, లెస్సగాక యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృపవేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బనిగొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**లేదా(OR)**

(ii) నిరయంబైన, నిబంధమైన, ధరణీ నిర్మూలనంబైన, దు
ర్మరణం బైనఁ గులాంతమైన నిజమున్ రానిమ్ము ; కానిమ్ము పో ;
హరుఁడైనన్ , హరియైన, నీరజభవుం డ భ్యాగతుండైన నౌఁ,
దిరుగన్ నేరదు నాదు జిహ్వ, వినుమా ! ధీవర్య, వేయేటికిన్ !

18. క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి (2)** విపులంగా సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(i) భరతుని పట్టాభిషేకం గురించి రాయండి.

(ii) శ్రీరాముడు శివధనుర్భంగం గావించిన విధాన్ని రాయండి.

(iii) హనుమంతుడు లంకలో ప్రవేశించిన వృత్తాంతం వివరించండి.

(iv) భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని నిరూపించండి.

---